# బుట్టలో దేవుడు

శ్రీమతి ఆకెళ్ల అన్నపూర్ణ



ఈమధ్య దేవుడు వెలవటం పరిపాటై పోయింది. కలియుగంలో సాక్షాద్దర్శనం యివ్వనని ద్వాపరంలోనే ఓ వార్నింగ్ యిచ్చేశాడు కృష్ణ భగవానుడు. అందుకేనేమో - ఆ యుగాల్లో మనుషులతో కలిసి మాట్లాడుతూ తిరిగినంత విరివిగానూ యీ యుగంలో వెలిసేస్తున్నాడు.

ఆ యుగాల్లో కూడా దేవుడు ఎంతో అత్యవసర పరిస్థితులలోనూ, ఆపదలలోనూ మాత్రమే వచ్చేవాడట. అదీ కొందరు 'సెలక్టెడ్ ఫ్యూ' కి మాత్రమే! ఈ నాడూ అంతే - 'సెలక్టెడ్ ఫ్యూ' యిళ్ళలో వంటిమీదికి రావటమో, వెలవటమో జరుగుతోంది. అదికూడా సాధారణంగా ఎత్తైన ప్రదేశాలలో డబ్బువున్న వాళ్ళకే పడుతోంది. ఆ అదృష్టం - ఈ పాపిష్టి యుగంలో తనకి సరైన గౌరవం లభించినా, లభించకపోయినా ఫర్వాలేదని వెలవటానికే ఓ ఎత్తైన ప్రదేశం చూసుకుంటున్నాడు దేవుడు. ఆయనకి కూడా సుపీరియారిటీ కాంప్లెక్స్ వుండి వుండాలి మరి!... ఆదిశేషయ్య పాక ఆ వూళ్ళో ఓ గుట్టమీదవుంది. ఆ పాకలో వెలిశాడు దేవుడు

మర్నాటికల్లా ఆ వార్త ఆ వూళ్ళోను, చుట్టుపక్కల పల్లెలలోనూ పొగలా కమ్ముకునిపోయింది. 'ఆదిశేషయ్యకి నిద్రలో ఆదిశేషుడు కనిపించి నేను మీ యింటికి వస్తున్నాను. భక్తిప్రపత్తులతో పూజించు. మనుష్యా. నాటిమానవులూ మీరు పాపాలనుండి విముక్తులు కండి" అని చెప్పాడట. నిద్ర మెలకువవచ్చి చూస్తే పక్కలో ఏమిటో మెత్తగా తగిలిందట! దీపం దగ్గిరికి తెచ్చిచూస్తే ఏముంది నాగుపాము. వెంటనే టెంకాయ పగలకొట్టి సాష్టాంగపడి పూజించాడట సతీసమేతంగా'

'అబ్బో!... దేవుడు వెలవటం అంటే ఏ శిలా రూపంలోనో... చూశాం కాని!... ఇదేవిటి!... సాక్షాత్తు స్వయంగా నడిచివచ్చినట్టు! కనీవినీ ఎరగం!... ఏం మహత్తు!! ఏం మహత్తు!! అద్భుతం!... వింతగా ఆదిశేషయ్య అదృష్టవంతుడు... ఆదిశేషయ్యేవిటి నామొహం! మనం అంతా అదృష్టవంతులంవే! అన్నాడు పేరిశాస్త్రి. ఆ వూళ్లో బాగా చదువుకున్నవాడు పేరిశాస్త్రి. ఆయనే అలా అనేసరికి పామర ప్రజల్లో భక్తి పొంగిపొర్లింది ఆదిశేషయ్య యింటిమీదికి జనం విరగపడటం మొదలు పెట్టారు

ఆదిశేషయ్య యింట్లో వెలిగిన దైవం సుబ్రహ్మణ్యస్వామి రూపం ఒక నల్లత్రాచు సుమారు గజం పొడుగు వున్న ఆ పాము ఆదిశేషయ్య చేసే సేవలన్నిటినీ అందుకునేది. ఎవరైనా భక్తులు రాగానే 'స్వామి...భక్తులు తమ దర్శనానికి వచ్చారు...' అనేవాడు ఆదిశేషయ్య. పామువున్న బుట్ట మూత తెరచి అందులోంచి పడగ ఎత్తి వచ్చిన కొత్త వారినందరినీ ఓ సారి పరకాయించి చూసేది ఆ పాము. టెంకాయగాని, అరటి పండ్లుగాని పళ్ళెంలో వుంచి ముందు పెడితే పడగ ఆడించేది మనుషులు తల పంకించినట్టు. ఆ పడగ ఆడించటం తాను నైవేద్యం స్వీకరించినట్టుగా భావించే

వారు భక్తులు. కర్పూరం వెలిగించి నీరాజన మిస్తే పడిగవిప్పి ఆడిస్తూ అందుకునేది. జనం ఆ చేష్టలకి ముగ్ధులవటమేగాక, స్వామిపై భక్తినీ, అకుంఠిత విశ్వాసాన్నీ ఏర్పరచుకున్నారు.

ఒక భక్తుడు స్వామికి కిరీటం చేయించి యిచ్చాడు. మరో భక్తుడు ఉయ్యాల మంచం చేయించి యిచ్చాడు అలాగే వెండి పళ్లాలు హారతి యిచ్చేందుకు నైవేద్యానికి ... ఏర్పాటయ్యాయి గొడుగు ఒకటి వెండిది సమర్పించుకున్నారు ఆ వూళ్లోని వారే చందాలు పోగు చేసి అలాఅలా అది శేషయ్య యింటిగా గుడిలో వుండే సామాగ్రి అంతా వెండివో, బంగారానివో - పోగుపడ్డాయి.

అనతి కాలంలో అదొక దేవస్థానంలా మారిపోయింది. రశీదు పుస్తకాలు అచ్చయిపోయాయి. ఒక గుమాస్తా ఏర్పాటయ్యాడు కాని పూజా విధానం నేర్పేందుకు పూజారి మాత్రం ఎవ్వరూ ముందుకి రాలేదు. నిజానికి ఆ విషయంలో ఆదిశేషయ్య శ్రద్ధగా ప్రయత్నించలేదనే చెప్పాలి. భక్తులు ముఖ్యంగా రైతులు పంపే ధాన్యాలూ అవీ వచ్చే యాత్రికులకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు సరిపోగా, మిగిలిన సరుకులు కాకినాడ మార్కెట్లోని కిరాణా కొట్లకి అమ్మివేస్తే నెలకి నాలుగైదొందలు మిగిలేవి

ఉన్నట్టుండి ఒకనాడు తెల్లవారేసరికి ఆదిశేషయ్య చచ్చిపోయాడన్న వార్త ఊరంతా పాకింది. అదీ స్వయంగా స్వామే చంపేశాడని!

కొన్ని గంటలు గడిచేసరికి చుట్టుపక్కల గ్రామాలకి పాకిపోయింది ఆదిశేషయ్య హఠాన్మరణ వార్త. 'స్వామికి ఏదో కోపం జరిగింది!' అనుకున్నారు భక్తులు ఎంతటి అదృష్టవంతుడు ఆదిశేషయ్య? ... చావన్నా చావు! స్వయంగా భగవంతుని చేతిలో చావటం! ... ఎంతమందికి ప్రాప్తిస్తుందా మరణం!!" అనుకున్నారు జ్ఞానులు.

ఆదిశేషయ్య భార్యని పరామర్శించేందుకు ఆ వూరిలోని పెద్దలు, చుట్టుపక్కల ఎరుగున్నవాళ్ళు అంతా వచ్చారు. మధ్యాహ్నం అయ్యేసరికల్లా ఆమె పుట్టింటి వైపు బంధువులు అందరూ వచ్చారు. వారిని చూడగానే నేను ముందునించీ చెప్తూనే వున్నాను పాముతో చెలగాటం ప్రాణాంతకమని. వింటేనా? వెధవది డబ్బుకి కక్కుర్తి పడ్డాడు".

ఆ మాటలకి అక్కడ పోగైన జనం మొహాలు చూసుకున్నారు. ఒకరిద్దరు పెద్దలు ఆదిశేషయ్య బావమరిదిని ప్రక్కకి పిల్చి విషయం ఏమిటని అడిగారు

'ఆ...ఏముంది? అతను చిన్నప్పటినించీ యానాదులతో స్నేహం చేసేవాడు. పాములను పాకి వెడుతూన్న వాటిని అవలీలగా పట్టేసేవాడు. ఈవూళ్లో ఆ విషయం ఎవరికీ తెలీదు ఒకరోజు పొలంలో త్రాచుని పట్టాడు. ఎవరికంటా పడకుండా దానిని ఇంటికి తీసుకునివచ్చి పాలలో నల్లమందు కలిపి పెట్టాడు. కోరలు కూడా తీసేసాడు. ఆ మత్తులో వున్న దానికి చెప్పినట్లు చెయ్యటం అలవాటు చేశాడు ఓ వారం రోజుల్లో తర్వాత దేవుడు నాకు కలలో కనబడ్డాడంటూ పుకారు లేవదీశాడు. రోజూ దానికి పాలలో నల్లమందు కలిపి పెట్టేవాడు. పదిహేను రోజుల కొకసారి కోరలు తీసేసేవాడు' అన్నాడు ఆదిశేషయ్య బావమరిది.

విస్తుపోయారు అదివిన్నవాళ్ళు. కొన్ని క్షణాలు మౌనంగా గడిచిపోయాయి. తర్వాత ఆదిశేషయ్య బావమరిదే అన్నాడు. 'ఈమధ్యదానికి కోరలుతీసి వుండడు. పైపెచ్చు నిన్న సాయంత్రం పాలలో నల్లమందు కలపటం మర్చిపోయాడు! ... ఇంకేముంది!...ఇన్నాళ్ళనించీ దానిని బందీచేసిన పగ రాత్రి తీర్చుకుంది ... ఇక్కడే ఎక్కడో దాగి వుంటుంది. ఎవరైనా పాములవాళ్ళనిపిల్చి పట్టించేస్తే అందరూ హాయిగా గుండెలమీద చెయ్యివేసుకు బతకొచ్చు ఇంక...' అని.

జనం ముక్కులమీద వేళ్ళువేసుకున్నారు.

పాములవాడువచ్చి నాగస్వరం ఊదగానే జరజరా పాకి వచ్చింది ఆ పాము. అన్నాళ్ళూదేవుడిగా చెలామణీ అయిన - ఆ పాము పాములవాడి బుట్టలోకి వెళ్ళిపోయింది భద్రంగా.

★

# ఎంత వీలునామా

[24 వ పేజీ తరువాయి]

మని చెప్పెను. అందమైనపు బంగళా. తోట, మున్సిపాలిటీయుములు కల్పించి పని చేసే రెంపుడువానికి. అలంకరణ సామాగ్రి, బంట్రోతులు, దుస్తులు మహాపవనానికి భూమి. పశువులు. వ్యవసాయ సామగ్రి మొదటివానికి ఇవ్వండి ఆ విధంగా విభజించిన ప్రతివానికి తమకభిరుచిలేని వస్తువులు సంక్రమిస్తాయి. అప్పుడు వారు తమతమ వాటాలను అమ్మివేస్తారు అందుచేత వీలునామాలో వ్రాసినవిధంగా సంక్రమించిన ఆస్తి ఎవరిస్వాధీనంలోను ఉండదు ఎవరూ అనుభవించరు. ప్రతిఒక్కరు వీలునామాలో సూచించిన ప్రకారం తమవాటాలను అమ్మగా వచ్చిన డబ్బులో వేయిరూపాయలు తమ తల్లికి ఇవ్వవలెను అంటూ ఆ యువకుడు అజేద్యంగా వున్న ఆ వీలునామాను అతిసులువుగా పరిష్కరించి అందరి మన్ననలు పొందాడు.

★

# విచలిత

[9 వ పేజీ తరువాయి]

వేలేగా! అయినా పెద్దకట్నం ఎందుకన్నయ్యా! మనకున్నది చాలదూ. అమ్మాయి బావుంది వాడికి నచ్చింది. వాడికి నచ్చిన అమ్మాయి పెళ్ళి అన్ని విధాలా బావుంటుంది అంది రాధమ్మ 'అబ్బబ్బ...నువ్వు మరీలోంచరం ద్దాపే భూమిమీద ఇంకెంతమందిలేరు మరోసారి తిరిగితే ఇంతకంటె అందమైందే దొరకొచ్చు కాస్త ఓపిక పట్టరాదూ' కసిరింది పార్వతమ్మ. కాను పదిరోజులు సంబంధాలు చూద్దాం! అన్నాడు రాఘవయ్య. ఉపేందర్ ఇక భరించలేకపోయాడు వాళ్ళు వాళ్ళే చర్చించుకుంటున్నారుగాని తనను ఒక్కమాటైనా అడగటంలేదు అది అతనికి భరించలేని అవమానంగా తోచింది. అకస్మాత్తుగా యేదో వెర్రి ఆవేశం అతనిలో ఉప్పొంగింది.

'నేను ఈ అమ్మాయినితప్ప మరో అమ్మాయిని చేసుకోను. అంతే' అని దిగ్గున అక్కడ్నించి లేచి వెళ్ళిపోయాడు అంతా ఒకరిమొహాలు ఒకరు చూసుకున్నారు. 'యేమిటో ఈకాలం పిల్లలు ఇంత బరితెగించిపోతున్నారు' అంది పార్వతమ్మ. 'వీడికి బస్తీ చదువులొద్దమ్రో అంటే మువిన్నావా' అంది రాఘవయ్యతో

'పోనీయ్‌లేవే అమ్మా అలా జరగాల్సుంటే అలా జరుగుతుంది వాడిష్టమొచ్చినట్టే కానీయ్. ముహూర్తం పెట్టించేద్దాం' అన్నాడు రాఘవయ్య.

రాధమ్మ ఎగిరి గంతేసింది

లోపల మూతిముడుచుకొని పడుకున్న తమ్ముని దగ్గరకు వెళ్ళి 'శకుంతలను పెళ్ళి చెయ్యటానికి అన్నయ్య ఒప్పుకున్నాడు. ముహూర్తంకూడా పెట్టిస్తున్నారు' అంది ఉపేందర్ మొఖం వికసించింది.

## 20

ఆ వైశాఖ మాసాంతంలోగా ఉపేందర్ పెళ్ళి అయిపోయింది

పెళ్ళికొచ్చిన చుట్టాలెవరికి శకుంతల ఇల్లుగాని, వాళ్ళు చేసిన సపర్యలుగాని నచ్చలేదు. కావలసినవేవీ అందలేదు. స్నానాలకు నీళ్ళుగాని, సబ్బుగాని తర్వాత కొబ్బరి నూనె అద్దం దువ్వెన పౌడర్లు ఇట్లాంటివేవీ అందలేదు అసలు శకుంతల ఇంట్లో సరఫరా చెయ్యటానికి మనుష్యులే కనిపించలేదు విస్తళ్ళమీద కూర్చున్న అరగంటకు కూడా వడ్డనలు జరుగలేదు తీరా వడ్డనలు జరిగాక వడ్డించబడిన పదార్థాలు చాల అధ్వాన్నంగా ఉన్నాయి. ఉడికీ ఉడకని గొడ్డు బియ్యపు అన్నం. కారం ఎక్కువ కూరలు వాసన నెయ్యి మజ్జిగ లేకపోవటం... 'కుక్కలుకూడా ఇలాంటి అన్నం తినవు' అన్నారు ఉపేందర్ బావలు

[సశేషం]